నమస్తే తెలంగాణ
నిజామాబాద్, సోమవారం 28 ఏప్రిల్ 2025
MONDAY, APRIL 28, 2025


బాన్సువాడలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


వరంగల్ సభకు తరలి వెళ్లిన రాజంపేట బీఆర్ఎస్ నాయకులు


సంగోజిపేట గ్రామం నుంచి తరలివెళ్తున్న నాయకులు, కార్యకర్తలు


బీఆర్ఎస్ నాయకుల జై తెలంగాణ నినాదాలు

# దారులన్నీ వరంగల్ వైపు..

**• వేలాదిగా తరలిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు • జిల్లాలో గులాబీ పండుగ**


బిచ్కుంద నుంచి..


కామారెడ్డిలో జెండాను ఆవిష్కరిస్తున్న జూకంటి ప్రభాకర్‌రెడ్డి


బస్సులో నాయకులు, కార్యకర్తల జోష్


భిక్కనూరు టోల్‌ప్లాజా వద్ద వాహనాలు


పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

నమస్తే తెలంగాణ యంత్రాంగం, ఏప్రిల్ 27: ప్రజలు ఎల్కతుర్తి సభకు స్వచ్ఛందంగా తరలివస్తున్నారని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. ఎల్కతుర్తి సభకు ఆదివారం ఆయన బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి కదిలారు. ఈ సందర్భంగా జాజాల మాట్లాడుతూ.. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ నిజస్వరూపాన్ని ప్రజలు గమనించారన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు కష్టాలు తెలియలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల ఉచిత ఆర్టీసీ బస్సు తప్ప ఏ ఒక్క హామీని సరిగ్గా నెరవేర్చలేకపోయిందన్నారు. త్వరలోనే మహిళల ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం పథకానికి కూడా మంగళం పాడే పరిస్థితి నెలకొన్నదని ఎద్దేవా చేశారు. ప్రజలు పరిస్థితిని గమనిస్తున్నారని, తిరిగి కేసీఆర్ పాలన రావాలని కోరుతున్నారన్నారు. రహదారులన్నీ గులాబీమయమై వరంగల్ వైపే కదులుతున్నాయన్నారు.

బీఆర్ఎస్ ఎల్లారెడ్డి మండల అధ్యక్షుడు జలంధర్‌రెడ్డి మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ నేతృత్వంలో వేలాది మంది పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు సభకు తరలివెళ్తున్నట్లు చెప్పారు. ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్, లింగంపేట్, గాంధారి, రామారెడ్డి, సదాశివనగర్, రాజంపేట్ తదితర మండలాల నుంచి వందలాది వాహనాలలో పార్టీ శ్రేణులు తరలివెళ్లాయన్నారు. సభకు తరలిన వారిలో పార్టీ ఎల్లారెడ్డి అధ్యక్షుడు ఆదిమూలం సతీశ్‌కుమార్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, గంగారెడ్డి, అరవింద్‌గౌడ్, గోలి వసంతం, బబ్లూ తదితరులున్నారు.

లింగంపేట నుంచి వరంగల్‌కు తరలిన వారిలో పార్టీ మండల అధ్యక్షుడు దివిటి రమేశ్, జిల్లా గ్రంథలయ సంస్థ మాజీ చైర్మెన్ సంపత్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

తాడ్వాయి మండలం నుంచి సహకార సంఘం చైర్మన్ కపిల్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ముదాం నర్సింహులుతో పాటు ఆయా పార్టీల నాయకులు తరలివెళ్లారు.

కామారెడ్డి పట్టణంలోని పలు ప్రాంతాల్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ రాష్ట్రాభివృద్ధి కోసం చేసిన కృషి మరువలేరన్నారు. పార్టీ పూర్వవైభవం కోసం పోరాడుదామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. దేవునిపల్లిలో బీఆర్ఎస్ కార్యకర్తలు పార్టీ టీ షర్టులు ధరించి, ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. బీఆర్ఎస్ కామారెడ్డి పట్టణ అధ్యక్షుడు జూకంటి ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కుంబాల రవి యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పిట్లం, పెద్దకొడప్‌గల్ మండలాల నుంచి బస్సులు, ప్రత్యేక వాహనాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు ఎల్కతుర్తికి బయల్దేరి వెళ్లారు.

రాజంపేట మండలం నుంచి పార్టీ మండలాధ్యక్షుడు బక్కాజి బల్వంతరావు, సీనియర్ నాయకుడు జూకంటి మోహన్‌రెడ్డి తదితరులు తరలివెళ్లారు.

ఉమ్మడి మాచారెడ్డి మండలం నుంచి రజతోత్సవ సభకు పెద్ద సంఖ్యలో తరలివెళ్లామని పార్టీ మండలాధ్యక్షుడు పగడాల బాల్‌చంద్రం తెలిపారు.

బిచ్కుందలోని బీఆర్ఎస్ పపార్టీ కార్యాలయ ఆవరణలో జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న తరుణంలో కేసీఆర్ నాయకత్వంలో పని చేయడం గర్వకారణంగా ఉన్నదన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కేసీఆర్ నాయకత్వం కీలకమైందని తెలిపారు.

రామారెడ్డిలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం వరంగల్ సభకు బయల్దేరి వెళ్లారు.

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సారథ్యంలో నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సూచనల మేరకు బాన్సువాడ నియోజక వర్గం నుంచి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ ఆధ్వర్యంలో వేలాది మంది స్వచ్ఛందంగా తరలివెళ్లారు. గ్రామాల్లో జై తెలంగాణ, జై కేసీఆర్, జై బీఆర్ఎస్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

బల్దియా మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు. నాయకులు జుబేర్, శివసూరి రమేశ్, గాండ్ల క్రిష్ణ, సాయిబాబా, సంజీవ్ ఆయా గ్రామాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. కొయ్యగుట్ట వద్ద అమరవీరుల స్తూపానికి నివాళులర్పించారు. బాన్సువాడ నుంచి సుమారు పది వేల మంది వరంగల్ సభకు తరలివెళ్లినట్లు పార్టీ నాయకులు తెలిపారు.

బాన్సువాడ, బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో రజతోత్సవ సభకు తరలివెళ్లారు.

బీబీపేట్, దోమకొండ మండలాల నుంచి పార్టీ జెండాలను ఎగురవేసిన అనంతరం ఎల్కతుర్తికి బయల్దేరి వెళ్లారు. జడ్పీ మాజీ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్‌కుమార్ తదితరులు రజతోత్సవ సభకు హాజరయ్యారు.


జుక్కల్ మండలం కౌలాస్‌లో నాయకుల జై తెలంగాణ నినాదాలు


పిట్లం మండలం నుంచి..


రామారెడ్డి నుంచి..


మాచారెడ్డి మండలం అక్కాపూర్‌లో జెండావిష్కరణ


తాడ్వాయి నుంచి..


దేవునిపల్లిలో బీఆర్ఎస్ పార్టీ టీ షర్టులతో కార్యకర్తలు


లింగంపేటలో పార్టీ జెండావిష్కరణ..


హస్గుల్ గ్రామం నుంచి వరంగల్‌కు బయల్దేరిన నాయకులు


నస్రుల్లాబాద్ నుంచి..


నస్రుల్లాబాద్ మండలం నెమ్లిలో జెండావిష్కరణ


పెద్దకొడప్‌గల్ నుంచి..

## ప్రశాంతంగా మోడల్ స్కూల్ ప్రవేశపరీక్ష


ఎల్లారెడ్డిలో పరీక్షా కేంద్రంలోకి వెళ్తున్న విద్యార్థులు

ఎల్లారెడ్డి రూరల్/ రామారెడ్డి, ఏప్రిల్ 27: మోడల్ స్కూళ్లలో 2025-26 విద్యా సంవత్సరంలో ప్రవేశాల కోసం ఆదివారం పరీక్ష నిర్వహించారు. ఆరో తరగతిలో ప్రవేశానికి ఉదయం, ఏడు నుంచి పదో తరగతిలో ఖాళీల కోసం మధ్యాహ్నం ప్రవేశ పరీక్ష నిర్వహించినట్లు ఎల్లారెడ్డి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గాంధీ తెలిపారు. ఆరో తరగతి ప్రవేశ పరీక్షకు 168మంది దరఖాస్తు చేసుకోగా.. 23మంది గైర్హాజరైనట్లు తెలిపారు. ఏడు నుంచి పదో తరగతిలో ఖాళీలకు మొత్తం 137మంది దరఖాస్తు చేసుకోగా 21మంది గైర్హాజరయ్యారన్నారు. జూన్ మొదటి వారంలో ఫలితాలు విడుదల చేస్తామని తెలిపారు. సదాశివనగర్ ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఆరో తరగతి ప్రవేశ పరీక్షకు 325మందికి 283మంది, ఏడో తరగతిలో 111కు 93, 8వ తరగతిలో 94కు 71, 9వ తరగతిలో 52కు 42, పదో తరగతిలో 20మంది దరఖాస్తు చేసుకోగా 12మంది హాజరైనట్లు పరీక్షా కేంద్రాల సూపరింటెండెండ్లు విష్ణువర్ధన్‌రెడ్డి, రాజారెడ్డి, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు శ్రీనివాస్, కృష్ణాకర్‌రావు తెలిపారు. పరీక్షా కేంద్రాన్ని ఎంఈవో యోసెఫ్, జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామ్స్ బలరాం సందర్శించారు.

### ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

బిచ్కుంద, ఏప్రిల్ 27: మండలంలోని హస్గుల్ మంజీర పరీవాహక ప్రాంతం నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న పది ట్రాక్టర్లను కందర్‌పల్లి వద్ద శనివారం అర్ధరాత్రి పట్టుకున్నారు. ఎలాంటి అనుమతి లేకపోవడంతో పోలీసుస్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరికైనా ఇసుక తరలిస్తున్నట్లు సమాచారం ఉంటే తమకు తెలుపాలన్నారు.

### కొవ్వొత్తుల ర్యాలీ

బాన్సువాడ, ఏప్రిల్ 27: జమ్మూకశ్మీర్‌లో ఉగ్రదాడిని నిరసిస్తూ బాన్సువాడలో సిద్ధి వినాయక వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. జై భారత్ మాతా అంటూ నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులపై ఉక్కుపాదం మోపాలని కోరారు. మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. క్యాక్రమంలో అసోసియేషన్ సభ్యులు బాడి శ్రీనివాస్, రవీంద్రనాథ్ ఆర్య, ప్రకాశ్, కాసం పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

### ఆర్యసమాజ్ స్వర్ణోత్సవ సంచిక ఆవిష్కరణ

కామారెడ్డి,ఏప్రిల్ 27: కామారెడ్డి ఆర్యసమాజ్ స్వర్ణోత్సవం, అష్టోత్తర శత కుండీయ గాయత్రీ మహాయాగం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి హాజరయ్యారు. ఆర్యసమాజ్ స్వర్ణోత్సవ సంచిక-2025ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్యసమాజ్ సభ్యులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


సమ్మేళనంలో పాల్గొన్న గోపాల్‌పేట ఉన్నత పాఠశాల విద్యార్థులు


రామారెడ్డి బాలుర ఉన్నత పాఠశాల 2010-11బ్యాచ్ విద్యార్థులు

ఎల్లారెడ్డి రూరల్, ఏప్రిల్ 27: ప్రతిఒక్కరూ విలువలతో కూడిన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని రిటైర్డ్ ఉపాధ్యాయులు మల్లాగౌడ్, పోచయ్య, మాణిక్యం, కృష్ణారెడ్డి, ఈశ్వరమ్మ అన్నారు. నాగిరెడ్డిపేట మండలం గోపాల్‌పేట జిల్లా ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన 1998-1999 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. సమ్మేళనంలో వారు పాల్గొనిమాట్లాడారు. ముందుగా మృతిచెందిన ఉపాధ్యాయులు, విద్యార్థుల ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. మనం సమాజానికి ఏది ఇస్తామో.. అదే మనం పొందుతామని చెప్పారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనాటి విషయాలను నెమరువేసుకున్నారు. తమకు చదువు చెప్పిన గురువులకు శాలువాలు కప్పి సత్కరించారు.

రామారెడ్డి బాలుర పాఠశాలకు చెందిన 1999-2000 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు స్థానిక ముదిరాజ్ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. తమకు పాఠాలు బోధించిన గురువులను సన్మానించారు. ఒకరికొకరు పలుకరించుకుంటూ సరదాగా గడిపారు. సమాజ సేవ చేయాలని తీర్మానించారు. బీర్కూర్ మండలం దామరంచ జడ్పీహెచ్‌ఎస్‌లో 2010-2011 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ చదివిన వారు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. గురువులను సన్మానించి, నాటి విషయాలను నెమరు వేసుకున్నారు. లింగంపేట బాలికల ఉన్నత పాఠశాలలో 2002-03, 2003-04 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ చదివిన విద్యార్థులు సంయుక్తంగా ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. తమకు పాఠాలు బోధించిన గురువులను సన్మానించారు. కాగా పాఠశాల ఏర్పాటు నుంచి ఇప్పటి వరకు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం ఇదే మొదటిసారి కావడం విశేషం. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర శర్మ, శాంత, వసంత, కరుణ, సంగీత, శోభ, ఇందిర, జరీనా, విద్యార్థులు రమ్య, సంతోషి, శశిరేఖ, మహతి, గీత, స్వప్న, స్రవంతి, శిరీష, శోభ, ప్రశాంతి, మహేశ్వరి, రజిత, లావణ్య, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.


లింగంపేటలో 2002-03 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు


2003-04 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు

### శివాలయంలో చోరీ

లింగంపేట, ఏప్రిల్ 27: మండలంలోని మెంగారం గ్రామ శివాలయంలో శనివారం రాత్రి చోరీ జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు ఇనుప రాడ్డు సహాయంతో ఆలయ తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించారు. ఆలయంలోని హుండీని ధ్వంసం చేసి అందులోని డబ్బులు అపహరించుకుపోయారు. అమ్మ మెడలో ఉన్న బంగారు పుస్తె చోరీ చేశారు. గతంలో ఇదే ఆలయంలో నాలుగు సార్లు చోరీ జరిగిందని గ్రామస్తులు తెలిపారు. కామారెడ్డి - ఎల్లారెడ్డి ప్రధాన రహదారి పక్కనే ఆలయం ఉండగా.. తరచూ చోరీ జరగడంపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

### ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల సర్వే

లింగంపేట, ఏప్రిల్ 27: మండలంలోని లింగంపల్లి గ్రామంలో ఆదివారం ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి స్థితిగతులపై విచారణ చేపట్టినట్లు ఎంపీవో మల్హరీ తెలిపారు. దరఖాస్తుదారులు ఉంటున్న ప్రాంతానికి వెళ్లి వివరాలు సేకరించామని చెప్పారు. నివేదికను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తామని తెలిపారు.

### ధాన్యం లారీ బోల్తా

బాన్సువాడ రూరల్, ఏప్రిల్ 27: మండలంలోని బోర్లం క్యాంపులో వడ్ల లోడ్‌తో వెళ్తున్న లారీ ప్రమాదవశాత్తు ఆదివారం బోల్తాపడింది. బీర్కూర్ మండలం భైరాపూర్ సొసైటీ పరిధిలో కాంటా వేసిన ధాన్యాన్ని లారీలో కామారెడ్డి రైస్ మిల్లుకు తరలిస్తున్నారు. ఈ క్రమంలో బోర్లం క్యాంప్ బస్టాండ్ వద్ద అదుపు తప్పి బోర్లా పడింది. ఆ సమయంలో ఎవరూ ఎదురుగా రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. లారీ క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన డ్రైవర్‌ను గ్రామ యువకులు బయటికి తీసి, అంబులెన్స్‌లో బాన్సువాడ ప్రభుత్వ ఏరియా దవాఖానకు తరలించారు.

### మేడే పోస్టర్ల ఆవిష్కరణ

బాన్సువాడ, ఏప్రిల్ 27: ప్రపంచ కార్మిక పోరాట దినోత్సవం సందర్భంగా మే ఒకటిన నిర్వహించనున్న కార్యక్రమాలను కార్మికులు విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాస్ రాములు పిలుపునిచ్చారు. ఆదివారం బాన్సువాడలో నిర్వహించిన కార్యక్రమంలో మేడే కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తోటపల్లి శ్రీనివాస్, నల్ల గంగాధర్, పరమేశ్, సాయిరాం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.